క్లుప్తంగా

జాతీయ స్థాయిలో రాణించాలి



కారెంపూడి: ప్రస్తుతం టేబుల్ టెన్నిస్ అండర్–11 బాలికల విభాగంలో స్టేట్ నంబర్ వన్‌గా ఉన్న చదల స్ఫూర్తి నైనా, తన తండ్రి ఏసుబాబుతో కలసి ఇంటర్ నేషనల్ ప్లేయర్ నైనా జైశ్వాల్‌ను గురువారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన లాగా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదగాలని జైశ్వాల్ ఆకాంక్షించారు. స్ఫూర్తి నైనాను జ్ఞాపికను అంతర్జాతీయ స్థాయిలో ఆడి రాణించిన టీ షర్ట్‌ను స్ఫూర్తి నైనాకు బహూకరించారు. రెండు రోజులతో బాలికతో ప్రాక్టిస్ చేసేందుకు సమయం కేటాయించారు. జాతీయ స్థాయిలో రాణించి తన లాగా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని నైనా జైశ్వాల్, స్ఫూర్తి నైనాను ఆశీర్వదించినట్లు స్ఫూర్తి తండ్రి ఏసుబాబు తెలిపారు.

మార్కెట్ యార్డులో అన్నదానం



దాచేపల్లి: కనకదుర్గమ్మతల్లి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త పల్లపు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో శుక్రవారం అన్నదానం చేశారు. నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని యార్డు చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య ప్రారంభించారు. సుమారుగా 4వేల మందికిపైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్, స్థానికులు పల్లపు బాలు, బత్తుల వెంకయ్య, అంజిరెడ్డి, గురవారెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా రాణించాలి




గురజాల: మహిళలు ఆర్థికంగా రాణించాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి అన్నారు. స్థానిక పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ సంఘాల ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ప్రాధాన్యమిస్తూ పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ మన్నెం కన్యాకుమారి ప్రసాద్, కౌన్సిలర్‌లు బండి రవికుమార్, కుక్కమూడి అనిల్‌కుమార్, జక్కా రమణ, బాలిరెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన శ్రీనివాస్, మెప్మా ఏపీఎం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూముల రీ సర్వే



మాచర్ల: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా రెండు రోజులుగా పట్టణంలో ముమ్మరంగా కొనసాగుతోంది. శుక్రవారం పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు ఆధ్వర్యంలో భూరీ సర్వే కార్యక్రమాన్ని ఆయా సచివాలయాల అడ్మిన్లు, వీఆర్‌ఓలు, సర్వేయర్లు కొనసాగిస్తున్నారు. పలు టీంలుగా ఏర్పడి ఆయా వార్డులలో పర్యటించి ప్రతి ఇంటి వద్ద ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి రీ సర్వే చేశారు.

లెనిన్‌నగర్ యూపీహెచ్‌సీ వైద్యుడిగా షాహిద్



పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని లెనిన్ నగర్ యూపీహెచ్‌సీ(అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) వైద్యుడిగా షేక్ షాహిద్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. గత కొన్ని రోజుల నుంచి ఈ యూపీహెచ్‌సీకి ఇన్‌చార్జి వైద్యులుగా మల్లికార్జున ఉండటంతో నరసరావుపేట నుంచి బదిలీపై డాక్టర్ షాహిద్ పిడుగురాళ్లలోని లెనిన్‌నగర్ యూపీహెచ్‌సీ డాక్టర్‌గా విధులలో చేరారు.

సరస్వతీ అలంకారంలో అమ్మవారు

మాచర్ల: పట్టణంలోని ఆయా అమ్మవారి దేవాలయాలలో ఆరో రోజు శుక్రవారం ఆయా అమ్మవార్లను ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు జరిపారు. సరస్వతీ దేవి అవతారంలో వాసవి కన్యక పరమేశ్వరి మూల విరాట్‌ను అలంకరించారు. మాతా అన్నపూర్ణేశ్వరి ఆలయంలో సరస్వతీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చా రు. కోదండ రామాలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. 13వ వార్డులోని సాయిబాబా ఆలయంలో లలిత అమ్మవారిని సరస్వతీ అవతారంలో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో వందలాది మంది విద్యార్థులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. చంద్రవంక బ్రిడ్జి వద్ద ఆదిలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కేసీపీకి వెళ్లే రహదారిలో, 7వవార్డులో, 13వవార్డులలోని కనకదుర్గమ్మ అమ్మవార్లును, వీరభద్ర స్వామి దేవాలయంలోని అష్టలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

సరస్వతిదేవిగా అమ్మవారు దర్శనం

రెంటచింతల: అమ్మవారి మూలానక్షత్రం సందర్భంగా ఆయా ఆలయాలలో అమ్మవారు శుక్రవా రం సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బాల బాలికలు అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సత్రశాల గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో భ్రమరాంబిక అమ్మవారు, స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు, పాలువాయి జంక్షన్ వద్ద త్రిశక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో కనకదుర్గమ్మ అమ్మవారు, తుమృకోటలోని ముత్యాలమ్మ ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు సరస్వతిదేవి అలంకారాలలో భక్తులచే పూజలు అందుకున్నారు. భక్తులకు మహాన్నదానం చేపట్టారు. రాత్రివేళలో మహిళలు పెద్ద సంఖ్యలో బతకమ్మ వేడుకల్లో పాల్గొన్నా రు. సత్రశాల దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, దేవస్థానాల అధ్యక్షులు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, యేచూరి సాంబశివరావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సరస్వతి దేవిగా రాజరాజేశ్వరి దేవి

పిడుగురాళ్లరూరల్: మండలంలోని గుత్తికొండ బిలంలోని రాజరాజేశ్వరి దేవి ఆలయంలో దసరా మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఐదో రోజును పురస్కరించుకొని రాజరాజేశ్వరి దేవిని సరస్వతి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

సరస్వతీ అలంకారంలో అమ్మవారు

మాచర్ల రూరల్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో దేవీనవరాత్రులలో భాగంగా సరస్వతీ అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించి భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి దొప్పాడి గిరిశర్మ నేతృత్వంలో దంపతులు పూజలు చేశారు. పలువురు చిన్నారులు పాల్గొని పూజలు చేశారు. భక్తులు తెల్లవారుజాము నుంచి అమ్మవారిని దర్శించుకున్నారు.



సరస్వతీ అమ్మవారుగా లలితమ్మ దర్శనం



పట్టణంలోని వాసవి కన్యక పరమేశ్వరి..



రెంటచింతలలో.. సరస్వతాదేవి..



తుమృకోటలోని .. సరస్వతీదేవి అలంకారంలో దుర్గాదేవి



సత్రశాల దేవస్థానంలో సరస్వతిదేవి అలంకారంలో...



గురజాలలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సరస్వతి దేవి



విద్యుత్ వెలుగుల్లో ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం

అమ్మవారి దర్శనం.. మహాభాగ్యం

గురజాల: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవార్లు పలు అలంకరణలో దర్శనమివ్వడం భక్తుల పాలిట మహాభాగ్యంగా భావిస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం, శ్రీ పాతపాటేశ్వర అమ్మవారి దేవాలయంలో అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష్మీ టాకీస్ సెంటర్‌లో పలు ఏరియాల్లో అమ్మవార్లు శుక్రవారం పలు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవార్లను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోతమిషన్ సెంటర్, వికలాంగుల కాలనీల్లో బతుకమ్మను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా దరసరా ఉత్సవాలు

పిడుగురాళ్ల: దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని పిడుగురాళ్ల పట్టణంలోని పలు దేవాలయాలు విద్యుత్ వెలుగులతో కాంతులను వెదజల్లుతున్నాయి. పట్టణంలోని జానపాడు రోడ్డులోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం ఫొటోతో విద్యుత్ వెలుగులతో తీర్చిదిద్దారు. గోపురం నిండా పలు రంగులతో ఏర్పాటు చేసిన విద్యుత్ బల్బులను ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు విశేషంగా హాజరై తిలకరిస్తున్నారు. అలాగే రైల్వే గేటు సమీపంలోని సత్యసాయి బాబా మందిరం కూడా విద్యుత్ కాంతులతో నింపేశారు. మందరంతోపాటు రాధా కృష్ణ పలు రకాల చిత్ర పటాలను విద్యుత్ కాంతులతో భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. భవానీ నగర్‌లోని కనక దుర్గమ్మ దేవాలయం, బ్రహ్మంగారి దేవాలయం, వెంకటేశ్వర స్వామి, శివాలయం, నాగులు గుడి, భోలా లింగేశ్వర స్వామి ఇలా పట్టణంలోని పలు దేవాలయాలను విద్యుత్ దీ పాలతో అలంకరించటంతో రాత్రి సమయంలో పట్ట ణం చాలా ఆనందంగా విద్యుత్ వెలుగుల్లో కనిపిస్తుంది.

సరస్వతి దేవిగా అమ్మవారు

పిడుగురాళ్ల: దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాల్లోని అమ్మవార్లు శుక్రవారం సరస్వతి దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని వాసవీ దేవి అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

గొట్టిపాళ్ల ఇన్‌చార్జి సర్పంచిగా అచ్చయ్య

వెల్దుర్తి: మండలంలోని గొట్టిపాళ్ల పంచాయతీ ఇన్‌చార్జి సర్పంచిగా మోరబోయిన అచ్చయ్య గురువారం రాత్రి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సర్పంచిగా బాధ్యతలు నిర్వహించిన కాయకోకుల రామాంజనేయులు దీర్ఘకాలిక సెలవు పెట్టడంతో అచ్చయ్యను అధికారులు ఇన్‌చార్జి సర్పంచి నియమించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ గత పంచాయతీ ఎన్నికల సందర్భంగా చేసుకున్న పెద్ద మనుషుల ఒప్పందం మేరకు మొదటి రెండున్నర సంవత్సరాల పదవీకాలాన్ని కాయకోకుల రామాంజి నిర్వహించగా మిగిలిన రెండున్నర సంవత్సరాల కాలానికి మోరబోయిన అచ్చయ్యను ఇన్‌చార్జి సర్పంచిగా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అచ్చయ్యకు పూలమాల వేసి, శాలువాతో అభినందించారు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, ఎంపీటీసీ వెంకట నారాయణల ఆధ్వర్యంలో యాదవ, కాపు, నాయుడుల యూత్ సభ్యులు పీఆర్కే, పీవీఆర్‌లతో పాటు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అచ్చయ్యను సన్మానించారు. కార్యక్రమంలో గొట్టిపాళ్ల మాజీ సర్పంచి కె.రామాంజనేయులు, మేడబోయిన గోవిందు, పార్టీ నాయకులు మేడబోయిన ఇన్నయ్య, పోలకం వెంకటనారాయణ, సర్విశెట్టి మార్కొండయ్య, దావులూరి చంద్రయ్య, ఆలేటి పున్నయ్య, కందుల దేవసహాయం, మోజేష్, వీరయ్య, పల్లపాటి శ్రీను, కుర్రా దేవరాజు, కాయకోకుల వెంకయ్య, బాలగురవయ్య పాల్గొన్నారు.



గొట్టిపాళ్ల ఇన్‌చార్జి సర్పంచిగా ఎమ్మెల్యే పీఆర్కే, పీవీఆర్ సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్న అచ్చయ్య

ఎన్‌సీసీతో మెరుగైన భవిష్యత్

లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్ధూ

పిడుగురాళ్ల: విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఎన్‌సీసీ దోహదపడుతోందని లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్ధూ పేర్కొన్నారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ఆవరణలో ఎన్‌సీసీ 7వ వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం ఎన్‌సీసీ క్యాడెట్లకు రైఫిల్ ఉపయోగించే అంశంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీలో మంచి ర్యాంకులు సాధిస్తే వారికి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఆర్మీలో సెక్షన్ పని చేసే విధానాన్ని ఆర్మీ అధికారులు ప్రయోగాత్మంగా వివరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు ఎస్‌ఎం విజయ్, మోహిత్ పాల్గొన్నారు.



ఎన్‌సీసీ క్యాడెట్లకు రైఫిల్ అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

ఎంపీపీ అల్లు సత్యవతి

పిడుగురాళ్ల రూరల్: ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అల్లు సత్యవతి అధ్యక్షత సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్య, విద్యుత్, ఐసీడీసీ, ఎస్‌ఆర్‌ఈజీఎస్, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ తదితర అధికారులు మూడు నెలల అభివృద్ధిని సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కాశయ్య, డెప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి అనసూర్య, సాతులూరి బాబు, మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారులు రమాదేవి, ప్రవీణ్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అల్లు సత్యవతి

నా మట్టి నా దేశం కార్యక్రమం

రెంటచింతల: జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీదీ చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి సేకరించిన మట్టిని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి తీసుకువచ్చిన సందర్భంగా ఆమె మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో యార్లగడ్డ మహాలక్ష్మితో కలసి మాట్లాడారు. నా మట్టి నా దేశం కార్యక్రమం మన ఐక్యత, సమగ్రతను మరింత బలోపేతం చేస్తుందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి దేశంలోని ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. గ్రామాలలో ఉన్న ప్రతి వ్యక్తికి నా దేశం నా మట్టి అనే భావన కలిగి దేశ చరిత్రను, సాధించిన ఘనతను తెలుసుకుని దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకోవాలని ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కారెంపూడి: విద్యుత్ మరమ్మతులు దృష్ట్యా శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కె.కోటేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 3 గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు. మండలంలోని నరమాలపాడు సబ్ స్టేషన్ పరిధిలోని నరమాలపాడు, లక్ష్మీపురం, మిరియాల గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

గురజాల మండలంలో..

గురజాల: మండల పరిధిలోని జంగమహేశ్వరపురం, మాడుగుల, చర్లగుడిపాడు సబ్ స్టేషన్‌ల పరిధిలో శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ శ్రీనివాసరావు, ఏఈ మస్తాన్ వలి తెలిపారు. ఆయా సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ లైన్‌ల మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

నేడు లోక్ అదాలత్

గురజాల: స్థానిక కోర్టు భవనాలలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పదో అదనపు జిల్లా జడ్జి జి.వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. లోక్ అదాలత్‌లో కక్షిదారులు పాల్గొని కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాలత్ ద్వారా సమయంతో పాటు డబ్బులు ఆదా చేసుకోవచ్చన్నారు. ఉదయం 10 గంటల నుంచి లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పిడుగురాళ్ల: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా పట్టణంలో శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సైదారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని కొండమోడు, జానపాడు లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు.

వివాహిత ఆత్మహత్య

దాచేపల్లి: వివాహిత అనుమానాస్పద మృతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జీ సంధ్యారాణి శుక్రవారం తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని నడికుడికి చెందిన యరమాల లక్ష్మీనారాయణ భార్య అనూష(20) గురువారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై మృతురాలి తల్లి మాధవీ ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. మృతురాలికి రెండేళ్ల కిందట వివాహమైంది.

వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



కావడితో గ్రామంతో మహాలక్ష్మమ్మను ఊరేగిస్తున్న భక్తులు

పిడుగురాళ్ల: దసరశరన్నవరాత్రులను పురస్కరించుకొని మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో భక్తులు విశేషంగా హాజరై కావటి కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మీ అమ్మవారికి విశేష అలంకరణ నిర్వహించి భక్తులు విశేషంగా హాజరై అమ్మవారికి కావడి ద్వారా కలిశయాత్ర నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. అలాగే వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళా భక్తులు విశేషంగా హాజరై అమ్మవారికి కుంకమ పూజలు నిర్వహించారు. భక్తుల కుంకమ పూజతో ఆలయం కిటకిటలాడింది.

ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

పిడుగురాళ్ల: ప్రజా ఆరోగ్య రక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష అని మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని 16వ సచివాలయ పరిధిలో పిల్లలగడ్డలోని ఎంపీపీ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని పదిలింగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవటంతో ఒక్కసారిగా ప్రజలు ఎక్కువ మంది హాజరు కావటంతో సచివాలయ పరిధిలో ఈ వైద్య శిబిరాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించే కార్యక్రమం చేపట్టటం జరిగిందన్నారు. అనంతరం హాజరైన వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్యశిబిరానికి హాజరైన ప్రజలకు ఆరోగ్య సిబ్బంది ఆన్‌లైన్ పేర్లను నమోదు చేసి జగనన్న సురక్ష కార్డులను అందించి వ్యాధికి సంబంధించిన వైద్యుల వద్దకు పంపించారు. వైద్యులు వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందలను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 286 మంది వైద్య సేవలను పొందారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మణికంఠ, అనిల్‌కుమార్, షాహిద్, రంజిత, వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, కౌన్సిలర్లు షేక్ సైదావలి, ఎస్‌కే సైదావలి, గర్నె నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్ పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

రైతుల శ్రేయస్సు కోసమే రైతు భరోసా కేంద్రాలు

జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సాయిమార్కొండారెడ్డి

రెంటచింతల: వ్యవసాయం, అనుబంధ రంగాలలో రైతులకు మేలు చే కూరే విధంగా వారి శ్రేయస్సు కోసమే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ప్రారంభిస్తునట్లు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. శుక్రవారం రైతు భరోసా కేంద్రం–2లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఏవో బోయపాటి బ్రహ్మారెడ్డిలతో కలసి రైతులకు సబ్సిడీ(రాయితీ)పై అందచేసి ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులలో ఏఏ పంటలను వేసుకోవాలో వ్యవసాయ అధికారుల సూచనల పాటించాలన్నారు. ఇటువంటి వర్షాభావ పరిస్థితులలో తక్కువ తడులతో సాగు చేసుకునే శనగ, పెసర, మినుములు, కంది వంటి పంటలను రైతులు వేసుకోవడం ఎంతో మేలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 40 శాతం రాయితీపై శనగ విత్తణాలను (అసలు ధర రూ.8,100 ఉండగా రాయితీపై రూ.4,860లకు) రైతులకు అందచేస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాలద్వారా రైతులకు వ్యవసాయ పరికరాలను అందించడం తోపాటు రైతులు సాగుచేస్తున్న పంటలకు సంబంధించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయాలలో నియమించిన గ్రామ వ్యవసాయ సహాయకులు కేంద్రాలలో ఉంటూ రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు రైతులకు కావాలసిన సాంకేతికత, వారి అవసరాలు తెలుసుకుని రైతులకు సహాయపడతారన్నారు. కార్యక్రమంలో వీఏఏలు గొట్టం లక్ష్మారెడ్డి, వెంకటేష్, వైఎస్సార్ సీపీ నాయకులు బొల్లెద్దు ఇన్నయ్య పాల్గొన్నారు.



విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సాయిమార్కొండారెడ్డి

పేద ప్రజల ఆరోగ్యంపై జగనన్న ప్రత్యేక శ్రద్ధ

కారెంపూడి: మండలంలోని చినగార్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. 413 మంది రోగులు సేవలు పొందారు. వైద్య శిబిరం ప్రోగ్రామ్ ఆఫీసర్లుగా డాక్టర్ కేవీ నాగిరెడ్డి, డాక్టర్ కేవీ ప్రవీణ్‌రెడ్డి వ్యవహరించారు. డాక్టర్ ఆర్.ఆంజనేయులు నాయక్, డాక్టర్ రమ్య, చంద్రబాబు ఈఎన్‌టీ స్పెషలిస్ట్, డాక్టర్ రఘురామ్ చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ శ్రీధర్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ సేవలందించారు. మొత్తం 413 మందికి వైద్య సేవలందించారు. వైద్య శిబిరం ప్రారంభ సభలో గ్రామ సర్పంచి బద్దూరి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉన్నతమైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ పి.సత్యప్రసాద్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, అన్నపరెడ్డి పుల్లారెడ్డి, చింతలచెర్వు వాసుదేవరెడ్డి, బొమ్మిరెడ్డి నర్సిరెడ్డి, వేంపాటి నాగిరెడ్డి పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన

మాచర్ల: పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో మెప్మా ప్రాజెక్టు స్థానిక మేనేజర్ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు, అమ్మకాలలో భాగంగా మహిళలు వివిధ వస్తువులు తయారు చేయటం ఎంతో అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, కమిషనర్ ఈవీ రమణబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ వార్డుల ఆర్పీలు తయారు చేసిన తినుబండారాలు, దుస్తులు, వివిధ ఉత్పత్తుల అమ్మకాలు ప్రారంభించి మాట్లాడారు. పల్నాడు జిల్లాలో మొదట నుంచి మాచర్ల ద్వాక్రా సంఘాలు వివిధ రంగాలలో ముందంజలో ఉండటం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మెప్మా సీసీలు రాజశేఖర్, అంజలి పాల్గొన్నారు.



డ్వాక్వా స్టాల్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చిన ఏసోబు, కమిషనర్ ఈవీ రమణబాబు

నెలాఖరు కల్లా రీసర్వే పూర్తి చేయాలి : ఇన్‌చార్జి కలెక్టర్

ముప్పాళ్ల: జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకంలో భాగంగా మండలంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే ప్రక్రియపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మొదటి విడత ఎంపిక చేసిన ఆరు గ్రామాల్లో రెండు గ్రామాల్లో సర్వే పూర్తయిందని, మరో గ్రామంలో చివరిదశలో ఉందని తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్ ఇన్‌చార్జ్ కలెక్టర్ కు వివరించారు. పూర్తయిన గ్రామాల్లో వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామన్నారు. లంకెలకూరపాడులో రైతులకు నోటీసులు అందిస్తున్నామని చెప్పారు. మిగిలిన మూడు గ్రామాల్లోను సర్వే త్వరితగతిన చేపట్టి నెలాఖరు కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మీసేవ, సచివాలయాల ద్వారా అందిన అర్జీలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. రీసర్వే పై సర్వేసిబ్బందికి పలు సూచనలు చేశారు. డెప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాద్, మండల సర్వేయర్ శ్రీకాంత్ ఉన్నారు.